ప్రకాశం జిల్లా తేది:16.04.2025

**పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**పోలీస్ సంక్షేమ విభాగాలను పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ గారు.**

**పోలీసు క్యాంటీన్ ను, జిమ్, హోమ్ గార్డ్ ఆఫీస్, బ్యారక్ లు, వాటర్ ప్లాంట్ లను పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు.**

పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు విభాగాలను బుధవారం జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్నటువంటి పోలీసు క్యాంటీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని క్యాంటీన్ లో ఎలాంటి టిఫిన్, టీ, కూల్ డ్రింక్స్ తినుబండారాలు, స్నాక్స్ విక్రయిస్తున్నారు, తదితర అన్ని విషయాలపై ఆరా తీశారు. క్యాంటీన్ లో నాణ్యమైన టిఫిన్ మరియు తినుబండారాలు అందించాలని, పలు రకాల ఐటమ్స్ ఉండేలా చూసుకోవాలని, క్యాంటిన్ లో వస్తువులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లోపలి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని, ఎవరికి అసౌకర్యం కల్పించకుండా అందరితో మర్యాదగా మాట్లాడాలని, క్యాంటీన్ నిర్ణీత సమయాలల్లో ఓపెన్ చేస్తూ సక్రమంగా నడపాలని పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి సూచించారు.

అనంతరం పోలీస్ జిమ్ ను సందర్శించి వివిధ రకాల వ్యాయామ పరికరాలను పరిశీలించి, వాటి పనితీరు, నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిమ్‌ను మరింత మెరుగుపరచడానికి, అవసరమైన కొత్త పరికరాలను సమకూర్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే, బ్యారక్‌లలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా ఎస్పీ గారి వెంట AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.





BELL



